జగన్నాథం బృందానికి కావల్సింది. తాము కోరుకున్న పరిస్థితికి రాంగానే వుప్పొంగిపోయారు. అంతకుముందే అనుకున్న విధంగా నలుగురూ చేతులు కలిపి, గుర్నాథం జుత్తును పరమవికారంగా అగుపించేటట్టు కత్తిరించారు.

"అమ్మయ్య! ఇప్పటికి మన గుండెలు చల్లారాయిరా!" అన్నాడు తృప్తిగా, జగన్నాథం.

మిగిలిన ముగ్గురూ సంతోషంతో జగన్నాథం అభినందిస్తూ, కరచాలనం చేశారు.

మరి కొద్దిసేపటికి గుర్నాథంకి మత్తు వదులుతున్నట్టనిపించింది ... బరువెక్కిన కళ్ళను తెరవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంక తాము వెళ్ళిపోవడం మంచిదనుకొని లేచారు

"వస్తాం గుర్నాథంగారు!" అని తట్టి చెప్తూ "తలుపు గడియ వేసుకోండి..." అన్నాడు జగన్నాథం.

వాళ్ళు బయటికి వెళ్ళాక, గుర్నాథం తలుపు గడియపెట్టి, మంచంమీద ఒరిగాడు.

* * *

తెల్లవారింది బద్ధకంగా వొళ్ళు విరుచుకుని లేచాడు గుర్నాథం తలదువ్వుకోడానికి నిలువుటద్దం ముందుకి వెళ్ళి నిలబడేసరికి అసహ్యంగా కత్తిరించబడివున్న జుత్తునుచూసి గతుక్కుమన్నాడు ఇదేమిటి? ఇదెలా జరిగింది? .. చప్పునవెళ్ళి రాత్రి కూచున్న చోట చూశాడు. కత్తిరించబడిన జుత్తు అక్కడక్కడా అగుపించింది. నిర్ఘాంతపోయాడు ఇప్పుడవగాహనయ్యింది, యేం జరిగిందో! జగన్నాథం బృందం, తనని అవమానపర్చడానికే యీ పార్టీ యేర్పాటు చేసినట్టు యిట్టే గ్రహించేశాడు వాళ్ళు చేసిన మోసానికి పళ్ళు పటపట కొరికాడు కాని యేం లాభం? వాళ్ళని ఎలా నిందించడం? అడిగితే నవ్వుతారు... నవ్వితే, తాను మరింత కృంగిపోవాల్సి వస్తుంది ఇంతకీ, యీ జుత్తుతో ఎట్లా బైటికి వెళ్ళడం?... మరో ఆలోచన లేకుండా ఎప్పుడో తిరుపతిలో కొన్న టోపీ తీసి తగిలించుకుని, సెలూన్‌కి వెళ్ళి, పూర్తిగా గుండు చేయించుకున్నాడు.

టోపీ తగిలించుకొని తిరుగుతున్న గుర్నాథంని చూసి, జగన్నాథం బృందం నవ్వుకున్నారు గుర్నాథం వాళ్ళు కుంచించుకుపోయింది వీళ్ళు ఎప్పుడైనా తన గుప్పెట్లోకి


భాగ్యనగర్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్
ప్రవేశ ప్రకటన

ఈ రంగంలో అత్యున్నతమైన అనుభవంగల ఉపాధ్యాయులచే (ఫిలిం అండ్ టి.వి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూనా మాజీ బోధనా సిబ్బంది) చే నిర్వహించ బడుచున్నది.

రెండవ బ్యాచ్

బాలురకు, బాలికలకు ఫిలిం ఆక్టింగ్ తరగతులు
1-3-1976 నుండి ప్రారంభము కాగలవు.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములను రు.5/- అను మనిఆర్డరు లేదా క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారా డైరెక్టర్, భాగ్యనగర్, ఫిలిం ఇన్‌స్టిట్యూట్, 6-2-983, ఖైరతాబాద్, హైదరాబాద్-500004 వారికి జనవరి 25, 1976 తేదీలోగా చెల్లించి పొందవచ్చును.



మీ బిడ్డ సంతోషంగా ఉండాలంటే






అమృతాంజన్
గ్రైప్ మిక్స్చర్ ఇవ్వండి

బిడ్డ ఆపకుండా ఏడుస్తూ ఉంటే జీర్ణశక్తి బాగాలేదేమో! పాపకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్‌మిక్స్చర్ ఇవ్వండి. నులినొప్పి, వాయువు, అజీర్ణం పళ్లువచ్చే కాలంలో ఇబ్బందులు త్వరగా తగ్గిపోతాయి. బిడ్డ ఇంకా సంతోషంగా ఉంటుంది

అమృతాంజన్ లిమిటెడ్

OBM 2640 TG

